## యాడికిలో ఘనంగా ఎన్టీఆర్ వర్ధంతి వేడుకలు



యాడికి, జనవరి 18 (అనంతప్రభ)

యాడికి మండల కేంద్రంలో మాజీ ముఖ్యమంత్రి స్వర్గీయ శ్రీ నందమూరి తారక రామారావు వర్ధంతి వేడుకలను యాడికి మండల టిడిపి నాయకులు ఘనంగా నిర్వహించారు. యాడికి మండల కేంద్రంలోని ఎన్టీఆర్ విగ్రహానికి టిడిపి నాయకులు కార్యకర్తలు పూలమాలలు వేసి జోహార్ ఎన్టీఆర్ నినాదాలతో నివాళులర్పించారు. ఈ సందర్భంగా టిడిపి మండల కన్వీనర్ గొర్తి రుద్రమ నాయుడు మాట్లాడుతూ తెలుగుదేశం పార్టీ పెట్టిన తొమ్మిది నెలల లోపే ముఖ్యమంత్రి అయిన ఘనత మన అన్న ఎన్టీఆర్ దని, తెలుగువారి ఆత్మగౌరవం కోసం ప్రయత్నించిన ఏకైక మహోన్నత వ్యక్తి ఎన్టీఆర్, రైతు కుటుంబంలో పుట్టిన వ్యక్తి సినీ, రాజకీయ రంగంలో ఒక వెలుగు వెలిగారని, బీసీలకు మొదటిసారిగా రిజర్వేషన్ కల్పించిన వ్యక్తి ఎన్టీఆర్ అని, రాష్ట్రంలో పేదలకు అనేక సంక్షేమ పథకాలను అమలు చేసి ప్రజల గుండెల్లో ఎన్టీఆర్ చిరస్మరణీయుడుగా నిలిచిపోయారని కొనియాడారు. ఈ కార్యక్రమంలో కోడూరు నీలకంఠారెడ్డి, తిరంపురం నీలకంఠ, దడియాల ఆది, పెయింటర్ విజయ్, గండికోట లక్ష్మణ్, నరసింహ చౌదరి, వెలిగండ్ల ఆదినారాయణ, సుభాన్, కుమ్మెత చంద్రశేఖర్ రెడ్డి, పామిశెట్టి గోపి తదితర టిడిపి నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు

## పరిసరాల పరిశుభ్రత ప్రతి ఒక్కరి బాధ్యత



యాడికి, జనవరి 18 (అనంతప్రభ)

పరిసరాల పరిశుభ్రత ప్రతి ఒక్కరి బాధ్యత అని మాజీ ఎంపీపీ వేలూరు రంగయ్య అన్నారు. యాడికి మండలం రాయలచెరువు గ్రామంలో రాష్ట్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన స్వచ్ఛ ఆంధ్ర స్వచ్ఛ దివస్ కార్యక్రమంలో అధికారులతో కలిసి పాల్గొన్నారు. ఈ సందర్భంగా వేలూరు రంగయ్య మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం ప్రతినెల మూడవ శనివారాన్ని స్వచ్ఛ ఆంధ్ర స్వచ్ఛ దివస్ గా పాటించడంలో భాగంగా ప్రతి ఒక్కరూ పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకొని, పచ్చని మొక్కలు పెంచుకుంటూ, ఆరోగ్యాన్ని కాపాడుకుందాం అని తెలిపారు. ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ గోపాల్ నాయుడు, నెట్టికంటయ్య, రాఘవ, రాజేష్, శ్రీనివాసులు, రమేష్, సర్వారెడ్డి, మల్లికార్జున మరియు సచివాలయ అధికారులు, ఆశా వర్కర్లు, పారిశుద్ధ సిబ్బంది పాల్గొన్నారు

## జయపురంలో సోమవారం నుండి భూములు రీ సర్వే




కూడేరు, జనవరి 18 (అనంతప్రభ)

కూడేరు మండలం స్థానిక మండల పరిధిలోని జయపురం గ్రామం నందు సోమవారం నుండి భూములు రిసర్వే మొదలు అవుతున్న సందర్భగా శనివారం గ్రామ సభ నిర్వహించడం జరిగినది, 4 టీమ్స్ ప్రతీ రోజూ 20ఎకరాల చొప్పున రైతులు సమక్షం లో భూముల వారి భూములు రీ సర్వే చేస్తారని భూముల గట్లు మధ్య ఒక ఐదు సెంట్ల అటు ఇటు తేడాతో రీ సర్వేకు ప్రతి ఒక్కరు సహకరించాల్సి ఉంటుందని ఈ రీ సర్వేలో రైతులు అందరు హాజరై భూములకు సంబంధించిన ఆధారాలతో వారి భూములు హద్దులను చూపించాల్సి ఉంటుందని ఇన్చార్జ్ తాసిల్దార్ మహబూబ్ బాషా తెలియజేశారు. ఈ కార్యక్రమంలో, మండల ఇన్చార్జి తాసిల్దార్ మహబూబ్ బాషా, రీ సర్వే డిప్యూటీ తాసిల్దార్ ప్రసాద్, గ్రామ పరిపాలన అధికారి గోపాల్ మండల సర్వేలు, సచివాలయ సర్వేయర్లు, విలేజ్ సర్వేయరు శివ రైతులు తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా ఎన్టీఆర్ 29వ వర్ధంతిలో పాల్గొన్న తెదేపా నాయకులు




కూడేరు, జనవరి 18 (అనంతప్రభ)

కూడేరు మండలం స్థానిక మండల కేంద్రంలో మండల వ్యాప్తంగా మండల కన్వీనర్ ఆధ్వర్యంలో నందమూరి తారక రామారావు విశ్వ విఖ్యాత నటసార్వభౌమ వెండితెరిపై రారాజుగా వెలుగుంది రాజకీయాలలో మహానాయకుడుగా రాణించి తెలుగువాదానికి ప్రతిరూపంగా నిలిచిన స్వర్గీయ నందమూరి తారక రామారావు గారి 29 వ వర్ధంతి పురస్కరించుకొని నందమూరి తారకరామారావు చిత్రపటానికి పూలమాలవేసి ఘనంగా నివాళులర్పించారు. అనంతరం స్వేచ్ఛ ఆంధ్రప్రదేశ్ స్వేచ్ఛ దివాన్ కార్యక్రమలో పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో మండల కన్వీనర్ మురళి, మండల నాయకులు మాజీ సర్పంచ్ అరవకూరు ప్రసాద్, జయప్రకాష్ గౌడ్, బాటా వెంకటేష్, బొమ్మయ్య, నారాయణస్వామి, గొల్ల వెంకటేష్, మర్రి స్వామి, భాస్కర్ గౌడ్, పుట్టా నరేష్, మాజీ సర్పంచ్ ఓబుళపతి,సన్న స్వామి, శ్రీధర్,కుమార్, ధనంజి, ఓంకార్, బీమా, వెంకటేష్, అక్కులప్ప, ఇప్పేరు శివ , ఎంఎం హళ్లి రాజప్ప, మాజీ సర్పంచ్ వన్నూరప్ప, చంద్రబాబు నాయుడు, వెంకటప్ప, సంగప్ప, రామాంజనేయులు, నాగరాజు, పంచాయతీ కార్యదర్శి హరినాథ్. టీడీపి గ్రామ అధ్యక్షులు బంది శ్రీరాములు. సర్పంచ్ మంద రామాంజనేయలు,పిల్డ్ అసిస్టెంట్ వెంకటేష్, గ్రామస్థులు చిన్నోబన్న,ఈశ్వరయ్య, సంగమేష్, నారాయణ,శేఖర్,ఓబులేసు,నారాయణప్ప,సినప్ప, ఆశావర్కర్ చంద్రకళ, తదితరులు పాల్గొన్నారు.




## “స్వచ్ఛ ఆంధ్ర - స్వచ్ఛ దివాస్” కార్యక్రమంలో పాల్గొన్న ఎమ్మెల్యే బండారు శ్రావణి శ్రీ



శింగనమల , జనవరి 18 (అనంతప్రభ)

రాష్ట్ర ప్రభుత్వం చేపట్టిన “స్వచ్ఛ ఆంధ్ర - స్వచ్ఛ దివాస్” కార్యక్రమంలో భాగంగా నియోజకవర్గ పరిధిలోని శింగనమల మండల కేంద్రం లోని తహశీల్దార్ కార్యాలయం వద్ద “స్వచ్ఛ ఆంధ్ర - స్వచ్ఛ దివాస్” పాల్గొన్న ఎమ్మెల్యే బండారు శ్రావణి శ్రీ .

ఎమ్మెల్యే బండారు శ్రావణి శ్రీ మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం ప్రతి నెల 3వ శనివారం “స్వచ్ఛ ఆంధ్ర - స్వచ్ఛ దివాస్” కార్యక్రమంను నిర్వహిస్తుందని. చెత్త కుప్పలు లేని సమాజం కోసం అందరమూ కృషి చేయాలన్నారు. పరిసర ప్రాంతాలను శుభ్రంగా ఉండేందుకు ప్రతి ఒక్కరూ స్వచ్ఛందంగా ముందుకు రావాలని కోరారు. ముఖ్యంగా ప్రతి కుటుంబానికి వ్యక్తిగత మరుగుదొడ్డి ఉండాలని సూచించారు.”స్వచ్ఛ ఆంధ్ర - స్వచ్ఛ దివాస్” సాధనలో ప్రజలు ప్రభుత్వానికి సహకరించాలని ఎమ్మెల్యే బండారు శ్రావణి శ్రీ పేర్కొన్నారు.

## సమాజమే దేవాలయం ప్రజలే దేవుళ్ళు అని నినదించిన వ్యక్తి ఎన్టీఆర్



యాడికి, జనవరి 18 (అనంతప్రభ)

యాడికి మండలము రాయలచెరువు గ్రామంలోని టిడిపి కార్యాలయం నందు యాడికి మండల టిడిపి నాయకులు, కార్యకర్తలు ఎన్టీఆర్ 29వ వర్ధంతి సందర్భంగా స్వర్గీయ శ్రీ నందమూరి తారక రామారావు చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా మాజీ ఎంపీపీ వేలూరు రంగయ్య మాట్లాడుతూ సమాజమే దేవాలయం ప్రజలే దేవుళ్ళు అని నినదించిన మహోన్నత వ్యక్తి స్వర్గీయ శ్రీ నందమూరి తారక రామారావు అని, తెలుగుజాతి ఆత్మగౌరవం, సామాజిక న్యాయం, ప్రజా సంక్షేమం అనే సిద్ధాంతాలపై తెలుగుదేశం పార్టీ నిర్మితమై ఉందని, నిరుపేదలకు ఎన్నో సంక్షేమ పథకాలను అమలు చేసి వారి హృదయాల్లో కొలువై ఉన్నాడని, బడుగు బలహీన వర్గాలకు ఆరాధ్యుడు ఎన్టీఆర్ అని, ప్రపంచ స్థాయిలో తెలుగువారి ఔన్నత్యాన్ని పెంచిన గొప్ప వ్యక్తిఅని కొనియాడారు. ఈ కార్యక్రమంలో మదమంచి శివ, తదితర టిడిపి నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు

## గ్రామ స్థాయి నుండి స్వచ్ఛ ఆంధ్ర స్వచ్ఛ దివస్ : ముసలి రెడ్డి



పామిడి, జనవరి 18 (అనంతప్రభ)

దేశంలోనే అత్యంత పరిశుభ్రత గల రాష్ట్రంగా ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాన్ని తీర్చి దిద్దాలనే సంకల్ప లక్ష్యంలో భాగంగా నెలలో ఒక శనివారం స్వచ్ఛత కోసం అంకితం కావాలని ఆంధ్ర రాష్ట్ర ముఖ్యమంత్రి వర్యులు నారా చంద్రబాబు నాయుడు పిలుపు మేరకు ఇకపై ప్రతి మూడవ శనివారం స్వచ్ఛ ఆంధ్రా - స్వచ్ఛ దివాస్ కార్యక్రమాన్ని భారీ స్థాయిలో నిర్వహించాలనే ఆదేశాల ప్రకారం గుంతకల్లు నియోజకవర్గం శాసనసభ్యులు గుమ్మనూరు జయరాం సూచనల మేరకు పామిడి మండల గజరాంపల్లి గ్రామం నందు తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకుడు ముసలి రెడ్డి ఆధ్వర్యంలో “స్వచ్ఛ ఆంధ్రా - స్వచ్ఛ దివాస్ - 2025” కార్యక్రమంలో భాగంగా తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకుడు ముసలి రెడ్డి మాట్లాడుతూ స్వచ్ఛ ఆంధ్ర- స్వచ్ఛ దివస్ గ్రామస్థాయి నుండే మొదలుపెడుతున్నామని, ఈ స్వచ్ఛత కార్యక్రమం అనేది గ్రామస్థాయి నుండి మండల స్థాయి వరకు మండల స్థాయి నుండి జిల్లా స్థాయి వరకు జిల్లా స్థాయి నుండి రాష్ట్ర స్థాయి వరకు ఈ విధంగా అభివృద్ధి చెందుతూ రాష్ట్ర ముఖ్యమంత్రివర్యులు నారా చంద్రబాబు నాయుడు సంకల్ప దిశగా దేశంలోనే మన రాష్ట్రం స్వచ్ఛత లో మొదటి స్థానంలో ఉంటుందని ఈ సందర్భంగా తెలపడం జరిగింది. ఈ కార్యక్రమంలో అధికారులు, తెలుగుదేశం పార్టీ నాయకులు మరియు ప్రజలు పాల్గొనడం జరిగింది.

## అంకాళమ్మ, కుంటేమ్మ వార్షిక తిరునాళ్ల జయప్రదం చెయ్యండి..



పామిడి, జనవరి 18 (అనంతప్రభ)

పామిడి పట్టణం కొండూరు రోడ్డు లో వెలిసిన అంకాళమ్మ, కుంటేమ్మ 17వ వార్షిక తిరునాళ్ల 20 వ తేదీ నుండీ మూడు రోజులు పాటు నిర్వహిస్తున్నట్లు పూజారి నాగన్న,ఆలయ కమిటీ సభ్యులు తెలియ చేశారు. 20 వ తేది ఉదయం 7.30కు అభిషేక పూజలు, అనంతరం తీర్థ ప్రసాద వినియోగం, మధ్యాహ్నం అన్నదానం 3 గంటల నుండీ అమ్మవార్ల గ్రామోత్సవం తిరునాళ్ల సందర్భంగా 21న ఉదయం విశేష అభిషేక పూజలు, అలంకరణ ప్రత్యేక పూజలు అనంతరం రాతి దూలం ఎద్దులచే లాగు పోటీలు పాలపల్ల విభాగంలో నిర్వహిస్తారు. వాటికి వరుసగా 30,20,15,10,5,3,వేల రూపాయలు నగదు బహుమానం అందిస్తారు. 22న న్యూ కేటగిరీ ఎద్దుల పందెం నిర్వహిస్తారు.రూపాయలు 50,40,30,20,10, 5 వంతున వరుస స్థానాలకు నగదు బహుమతులు ఇస్తారు. రెండు రోజులు మధ్యాహ్నం సమయంలో అన్నదానం కార్యక్రమం నిర్వహిస్తున్నామని ఆలయ కమిటీ సభ్యులు తెలపడం జరిగింది..

## తెలుగువారి ఆత్మగౌరవ ప్రతీక నందమూరి తారక రామారావు : బొల్లు శ్రీనివాస్ రెడ్డి..



పామిడి, జనవరి 18 (అనంతప్రభ)

పామిడి పట్టణం నందు విశ్వవిఖ్యాత నటసార్వభౌమ నందమూరి తారక రామారావు వర్ధంతి సందర్భంగా ఎన్టీఆర్ విగ్రహానికి పూలమాలలు వేసి తెలుగు తమ్ముళ్లు అందరూ నివాళులర్పించడం జరిగింది. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ తెలుగు వారి ఆత్మ గౌరవ ప్రతీక,తెలుగు సంస్కృతి కీర్తి పతాక,విశ్వవిఖ్యాత నటసార్వభౌముడు,తెలుగు ప్రజల గుండెల్లో కొలువైన ప్రజా నాయకుడు,తెలుగువారి కోసం అవతరించిన కారణజన్ముడు,శ్రీ కీర్తిశేషులు,నందమూరి తారక రామారావు వారికి నివాళులర్పిస్తూ వారి చేసిన సేవలు చిరస్థాయిగా నిలిచిన,రెండు రూపాయల కిలో బియ్యం, పేద వాళ్ళకి కూడ గుడ్డ బీసీ ఎస్టీ ఎస్సీలకు రిజర్వేషన్ కల్పించి ఎంతో మంది కి రాజకీయ భవిష్యత్తుని కల్పించిన గొప్ప మహానుభావుడు నందమూరి తారక రామారావు అని ఇటు సినీ రంగంలోనైతేనేమి, రాజకీయరంగంలోనైతేనేమి ఆయనకు సాటి లేరని ఈ సందర్భంగా తెలపడం జరిగింది. ఈ కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ నాయకులు బిజెపి కార్యకర్తలు జనసేన సైనికులు పాల్గొన్నారు...

## కూడేరు లో ఘనంగా ఎన్టీఆర్ 29వ వర్ధంతి ని జరుపుకున్న మండల తెదేపా నాయకులు



కూడేరు, జనవరి 18 (అనంతప్రభ)

కూడేరు మండల వ్యాప్తంగా పలు గ్రామాలలో ఉమ్మడి రాష్ట్ర మాజీ ముఖ్యమంత్రి, తెలుగుదేశం పార్టీ వ్యవస్థాపకుడు నందమూరి తారక రామారావు వర్ధంతి 29 వ సందర్భంగా శనివారం ఉదయం ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు. సినీ నటుడిగా, ప్రజా నాయకుడిగా సమాజానికి ఆయన చేసిన సేవలను స్మరించుకున్నారు. ఈ సందర్భంగా తెదేపా నాయకులు మాట్లాడుతూ ఆయన పౌరాణిక పాత్ర అనేక వేషాలలో నటనలో ప్రయోగాలు చేసిన నటనా ప్రావీణ్యుడు ఎన్టీఆర్ అని కొనియాడారు. పేద ప్రజలకు అండగా సంక్షేమ పథకాలను ఎన్టీఆర్ ప్రవేశపెట్టారని తెలిపారు. ఎన్టీఆర్ అంటే ఒక నటనకు నిర్వచనం, నవరసాలకు ప్రథమ నాయకుడుగా నిలిచారు. ఎన్టీఆర్ అంటే తెలుగు జాతికి మార్గ దర్శకమని పేర్కొన్నారు. నటన ప్రావీణ్యం లో సినీ రంగానికే వన్నె తెచ్చిన నాయకుడు తెలుగు ప్రజల గుండెల్లో ఒక ప్రత్యేకమైన గుర్తింపు పొందిన నాయకుడిగా ముద్ర వేసుకున్నారు.

తెలుగు ప్రజల ఆత్మగౌరవం కోసం టీడీపీని స్థాపించారని 9 నెలల్లోనే తెలుగు ప్రజలు ఎన్టీఆర్‌ను ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ముఖ్యమంత్రిగా చేశారని గుర్తు చేశారు. ప్రాంతాలు వేరైనా తెలుగు వారంతా ఒకటేనని తెలుగు ప్రజలకు చాటి చెప్పిన మహానాయకుడు ఎన్టీఆర్ అని వారు అన్నారు. ఈ కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ మండల కన్వీనర్ చోళ సముద్రం మురళి, తెదేపా సీనియర్ నాయకులు బాటా వెంకటేష్,బొమ్మయ్య, నారాయణస్వామి, జయప్రకాష్ గౌడ్, బొమ్మినేని శ్రీధర్ నాయుడు, గొల్ల వెంకటేష్ యాదవ్, మాజీ మార్కెట్ యార్డ్ డైరెక్టర్ కమ్మూరు భాష, స్థానిక సర్పంచ్ భర్త చిన్న ఈశ్వరయ్య, మాజీ సర్పంచ్ అరవకూరు ప్రసాద్, కూడేరు మాజీ ఎంపీటీసీ భాస్కర్ గౌడ్, అంకే ఎర్రి స్వామి, కుమార్ గౌడ్, అరవకూరు పుట్టా నరేష్, మండల డీలర్ల సంఘం అధ్యక్షుడు పూజారి రాజు, ఎడమల ధనుంజయ, కొడిమి మలోబులు, అంకె బీమా, జయపురం మర్రి స్వామి, జయపురం సంగప్ప, గెండి రామాంజనేయులు డీలర్లు రామలింగ, శివకుమార్ నాయక్, అంతర గంగా చంద్రన్న, ఇప్పేరు కాసిం, అంతర గంగా ఎర్రి స్వామి, వివిధ గ్రామాల నుండి తెలుగుదేశం పార్టీ శ్రేణులు పెద్ద ఎత్తున కార్యక్రమంలో పాల్గొన్నారు

## ఘనంగా ఎన్టీఆర్ 29వ వర్ధంతి



ఆత్మకూరు, జనవరి 18 (అనంతప్రభ)

ఆత్మకూరు మండలం స్థానిక కేంద్రంలోని తెలుగుదేశం పార్టీ కార్యాలయము నందు మండల కన్వీనర్ బోయ గంతి శ్రీనివాసుల ఆధ్వర్యంలో నందమూరి తారక రామారావు విశ్వవిఖ్యాత నటసార్వభౌముడు వెండితెరపై రారాజు గా వెలుగొంది రాజకీయాలలో మహా నాయకుడిగా రాణించి తెలుగు వాదానికి ప్రతిరూపంగా నిలిచిన స్వర్గీయ అన్న నందమూరి తారక రామారావు గారి 29వ జయంతి కార్యక్రమందు మండల నాయకులు ఘనంగా నివాళులు అర్పించారు. అనంతరం ప్రభుత్వ ఆసుపత్రి నందు పేషంట్లకు పండ్లు, బ్రెడ్లు పంపిణీ చేయడం జరిగింది. ఈ కార్యక్రమానికి మండల తెదేపా నాయకులు కార్యకర్తలు పరిటాల అభిమానులు పాల్గొని ఘన నివాళులు అర్పించడం జరిగింది.

## మదిగుబ్బ గొర్రెల సహకార సొసైటీ ఎన్నిక ఏకగ్రీవం



ఆత్మకూరు, జనవరి 18 (అనంత ప్రభ)

ఆత్మకూరు మండలం మదిగుబ్బ గ్రామపంచాయతీ మదిగుబ్బ తండా గ్రామం నందు ఈరోజు జరిగిన గొర్రెల సహకార సొసైటీ ఎన్నికలను శాసన సభ్యురాలు పరిటాల సునీత ఆదేశాల మేరకు శనివారం రోజున గొర్రెల సహకార సొసైటీ సభ్యులు సమావేశమై ఎన్నికలలో పాల్గొని బాలాజీ సూచనల మేరకు ఏకగ్రీవంగా కమిటీని ఎన్నుకోవడం జరిగింది.అధ్యక్షులుగా: రాజు నాయక్, ఉపాధ్యక్షులుగా గోపాల్ నాయక్,డైరెక్టర్లుగా రామా నాయక్ , గోపీనాయక్,భాస్కర్ నాయక్ చలపతి నాయక్, శ్రీరాముల నాయక్, గొర్రెల సహకార సొసైటీ సభ్యులు సమన్వయంతో ఏకగ్రీవంగా ఎన్నుకోవడం జరిగింది.

## నేడు అన్నదాత సోంపల్లి ఎర్రిస్వామి దశదిన కర్మకాండ.




ఉరవకొండ, జనవరి 18 (అనంతప్రభ)

ఈనెల 19వ తేదీ ఆదివారం బెలుగుప్ప మండలం గంగవరం లో అన్నదాత సోంపల్లి ఎర్రి స్వామి దశదిన కర్మకాండ నిర్వహిస్తున్నట్లు కుటుంబ సభ్యులు, బంధుమిత్రులు శ్రీమతి రమాదేవి, విజయలక్ష్మి, నిర్మల, శ్రీధర్ బాబు, మాలపాటి శ్రీనివాసులు,బ్రహ్మనాయుడు విడుదల చేసిన ఓ ప్రకటనలో పేర్కొన్నారు ఆదివారం సోంపల్లి ఎర్రి స్వామి దశదిన కర్మకాండ కు హాజరై అతని ఆత్మకు శాంతి చేకూర్చే విధంగా ప్రార్థించాలని ఆ ప్రకటనలో వారు విజ్ఞప్తి చేశారు.

## రుద్రభూమిలో (స్మశాన వాటిక) మౌలిక సదుపాయాలు కల్పించాలని కలెక్టర్ కు వినతి



ఉరవకొండ, జనవరి 18 (అనంతప్రభ)

స్వచ్ఛ ఆంధ్ర-స్వచ్ఛ దివాస్ కార్యక్రమంలో భాగంగా ఉరవకొండ లో స్థానిక తహశీల్దార్ కార్యాలయంకు విచ్చేసిన కలెక్టర్ వినోద్ కుమార్ కు నియోజకవర్గ వీరశైవ సంఘము నాయకులు దుశ్శాలువాతో సత్కరించి ఆహ్వానించడం జరిగింది. కలెక్టర్ తన మాతృభాష కన్నడంలో అందరిని పలకరించడం జరిగింది.

ఉరవకొండ పట్టణ వీరశైవుల రుద్రభూమిలో కంప చెట్ల ను తొలగించి,కాంపౌండ్,వాటర్ సిస్టం ట్యాంక్,విద్యుత్ సౌకర్యం కల్పించాలని వినతి పత్రం సమర్పించడం జరిగింది.

ఈ కార్యక్రమంలో నియోజకవర్గ వీరశైవ సంక్షేమ సంఘము అధ్యక్ష కార్యదర్శులు పాటిల్ నాగన్న గౌడ్,పాటిల్ నిరంజన్ గౌడ్,కోశాధికారి దేశాయ్ వీరేశ్ సీనియర్ నాయకులు రిటైర్డ్ ఆర్.డి.టి. మల్లి కార్జున,మోపిడి చంద్ర మౌళి,దేశాయ్ సురేష్,దేశాయ్ మహేష్,మేటి రవి,మేటి నాగరాజు,దేశాయ్ బందేష్,దేశాయ్ ఎర్రిస్వామి తదితరులు పాల్గొన్నారు.

## జనవరి 20 నుండి కుష్ఠు-వ్యాధి. ఇంటింటా సర్వే కార్యక్రమం




కూడేరు, జనవరి 18 (అనంతప్రభ)

కూడేరు మండలం స్థానిక మండల కేంద్రంలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రం డాక్టర్లు వారి సిబ్బంది పర్యవేక్షణలో జనవరి 20వ తేదీ నుండి ఫిబ్రవరి 2 వరకు కుష్టి వ్యాధి పై ఇంటింటా సర్వే కార్యక్రమం చేపడుతున్నట్లు వైద్య సిబ్బంది తెలిపారు,ఈ కార్యక్రమంలో స్పర్శలేని మచ్చలు, రాగి రంగు మచ్చా,కుష్ఠ వ్యాధి కావచ్చు,వీటిలో లక్షణాలు వున్నా నిర్లక్ష్యం చేయకుండా సమీపంలో ఉన్న ప్రభుత్వ ఆరోగ్య కేంద్రం నందు డాక్టర్ ని లేదా వైద్య సిబ్బందితో వైద్య సలహా తీసుకోవాలనికుష్ఠ వ్యాదికి కారణం మైకో బాక్టీరియం లేప్రే అను సూక్ష్మ క్రిమి వల్ల రావచ్చునని,కుష్ఠ వ్యాధి బహుళ ఔషాదం ద్వారా యం డి టి నయం చేయవచ్చు నని, ఈ లక్షణాలు ఏవైనా ఉంటే వెంటనే వైద్య పరీక్షలు చేయించుకోవాలని పరీక్షలు మరియు చికత్స అన్నీ ప్రభుత్వ ఆసుపత్రులలో పూర్తి ఉచితముగా అందుబాటులో ఉంటాయని తెలియజేశారు, ఈకార్యక్రమంలో డాక్టర్ సురేంద్ర రెడ్డి,డిప్యూటీ పారా మెడికల్ ఆఫీసర్ టీ హెచ్ తిప్పేస్వామి, హెల్త్ సూపర్వైజర్,రవీంద్ర, వైద్య సిబ్బంది పాల్గొని ర్యాలీ నిర్వహించడం జరిగింది.

## కోనుప్పలపాడు గ్రామంలో స్వచ్ఛ ఆంధ్ర స్వచ్ఛ దివస్ కార్యక్రమం




యాడికి , జనవరి 18 (అనంతప్రభ)
యాడికి మండలము కోనుప్పలపాడు గ్రామంలో గ్రామ సర్పంచ్ మారికే రామలక్ష్మమ్మ సచివాలయ అధికారులు, గ్రామ ప్రజలతో కలిసి స్వచ్ఛ ఆంధ్ర స్వచ్ఛ దివస్ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా సర్పంచ్ రామలక్ష్మమ్మ మాట్లాడుతూ ఇంటి పరిసర ప్రాంతాలు, పనిచేసే కార్యాలయాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలని, పర్యావరణ పరిరక్షణ, గ్రామ అభివృద్ధి కోసం ప్రతి ఒక్కరూ కృషి చేయాలన్నారు, అనంతరం సచివాలయ సిబ్బందితో ర్యాలీ, మానవహారంగా ఏర్పడి ప్రజలకు అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో టిడిపి నాయకులు మారికే రామాంజనేయులు, రామకృష్ణ సచివాలయ సిబ్బంది, పారిశుద్ధ సిబ్బంది, పాల్గొన్నారు

## అన్న ఆశయ సాధనలో తమ్ముళ్లు.



ఉరవకొండ, జనవరి 18 (అనంతప్రభ)
తెదేపా వ్యవస్థాపకులు, మాజీ దివంగత ముఖ్య మంత్రి నందమూరి తారక రామారా వు వర్ధంతి వేడుకలను ఆ పార్టీ నాయకులు, కార్యకర్తలు శనివారం ఘనంగా జరుపుకొన్నారు. ఆయన చిత్ర పటానికి పాలాభిషేకం చేశారు. ఘనంగా పూల మాలలు వేసి నివాళులు అర్పించారు. ఈసందర్భంగా సీనియర్ తెదేపా నాయకులు పాలగోవిందు, ఈడిగ జగదీష్, సుంకన్న లు మాట్లాడుతూ బడుగు బలహీన వర్గాలకు ఆయన పెద్ద పీట వేశారన్నారు. పేదల ఆకలి తీర్చిన ఘనత నందమూరి కి దక్కుతుందని వారు అభివర్ణించారు. విద్యా వైద్య సేవలు అందిస్తూ ప్రజల గుండెల్లో సుస్థిర స్థానం సంపాదించుకొన్నారని గోవిందు, జగ దీష్, సుంకన్న తెలిపారు.. ఈ కార్యక్రమంలోనాయకులు ప్రభాకర్ తదితరులు పాల్గొన్నారు.

## ఎన్టీఆర్ అంటే పేరు కాదు తెలుగు వారి ఆత్మ గౌరవం - ఉరవకొండ తెదేపా నాయకులు.



ఉరవకొండ, జనవరి 18 (అనంతప్రభ)
తెలుగుదేశం పార్టీ వ్యవస్థాపకులు నందమూరి తారక రామారావు అంటే పేరు కాదు తెలుగు వారి ఆత్మ గౌరవమని ఉరవకొండ టీడీపీ నాయకులు పేర్కొన్నారు. నందమూరి తారక రామారావు 29వ వర్ధంతి సందర్భంగా ఉరవకొండ లో అయన విగ్రహానికి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఉరవకొండ టీడీపీ నాయకులు మాట్లాడుతూ మన తెలుగువాని ఖ్యాతిని దేశం నలుమూలల చాటి చెప్పిన ఘనుడు అన్న నందమూరి తారక రామారావు అన్నారు. సినిమా చరిత్రలో కొన్ని దశాబ్దాల పాటు తిరుగులేని కథానాయకునిగా, కృష్ణునిగా, రామునిగా ,దుర్యోధనునిగా ఇలా అనేక పాత్రలు పోషించి తెలుగు ప్రజల గుండెల్లో స్థిరమైన స్థానం సంపాదించుకున్నారన్నారు. పేదవానికి కూడు, గూడు, గుడ్డ అందాలనే నినాదంతో రాజకీయంగా తెలుగుదేశం పార్టీని స్థాపించి 9 నెలల్లోనే ముఖ్యమంత్రి అయిన ఘనత ఎన్టీఆర్ దే అన్నారు. ఎన్టీఆర్ అంటే పేరు కాదు అని తెలుగువాని ఆత్మ గౌరవం అని కొనియాడారు. ఈ కార్యక్రమంలో దగ్గుపాటి శ్రీరాములు, దగ్గుపాటి సౌభాగ్య, టీడీపీ నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.
నందమూరి తారక రామారావు వర్ధంతి నిర్వహిస్తున్న దృశ్యం.

## హెచ్ డీ యస్ యస్ క్యాలెండర్ విడుదల



ఉరవకొండ, జనవరి 18 (అనంతప్రభ)
ఉరవకొండ పట్టణంలోని ప్రభుత్వ తహసీల్దారుకార్యాలయములో హరిత దివ్యాంగుల సేవాసమితి రాష్ట్ర అధ్యక్షుడు, బి. మోహన్ నాయక్ తహసీల్దార్ మరియు , సీఐ చేతులమీదుగా. హెచ్ డీ యస్ యస్ , క్యాలెండర్ విడుదల చేయించారు బి. మోహన్ నాయక్ మాట్టాడుతూ ప్రతి సంవత్సరం హరితదివ్యాంగులసేవాసమితి క్యాలెండర్ సంక్రాంతి పండగకు విడుదల చేస్తున్నామని, వృద్ధులకు, దివ్యాంగులకు, నిత్యావసరాలు దాదాపు ఐదు మందికి పంపిణీ చేస్తున్నామని విద్యార్థులకు చిత్రలేఖనం, వ్యాసరచన పోటీలు, నిర్వహిస్తున్నామని గెలుపొంచిన విద్యార్థులకు బహుమతుఅందజేస్తున్నామని గర్భిణీ శీ స్త్రీలకు పండ్లు, బ్రెడ్స్, పంపిణి చేస్తున్నామని తెలిపారు సంక్రాంతి పండగను సంతోషంగా జరుపుకోవాలని ప్రజలందరూ సుఖ సంతషాలతో వర్థిల్లాలని భగవంతని కోరుకుంటున్నానని రాష్ట్ర ప్రజలందరికి సంక్రాంతి శుభాకాంక్షలు తెలియజేశారు ఈకార్యక్రమంలో తహసీల్దారు, రిజిస్ట్రర్, అధికారుల, ఎంపీడీఓ, బీ ఆర్ యస్ సిబ్బంది, గంధ్రాలయసబ్బింది ఆర్టీసి డీయం సూపరింటెండెంట్ సిబ్బంది పాల్లోన్నారు

## 20న ఎస్ సీ కమీషనర్ పర్యటన ను జయప్రదం చేయాలి



ఉరవకొండ, జనవరి 18 (అనంతప్రభ)
ఈ నెల 20వ తెదేన జిల్లా లో పర్యటిస్తున్న రాష్ట్ర ఎస్ సీ కమీషనర్ పర్యటన ను జయప్రదం చేయాలని యమ్ ఆర్ పీ యస్ జిల్లా కార్యదర్శి యల్లప్ప పిలుపు నిచ్చారు. యస్ సీ మాదిగ లు, మరియు మాదిగ, ఉద్యోగాలు, అనుబంధసంఘం వారు, కలిసి కమిషనర్ గారికి వినతపత్రం ఇచ్చి, మాదిగ లకు నాయ్యం చేయాలని,డిమాండ్ చేశారు. మాదిగ జాతీకి జరుగుతున్న, అన్యాయం, విషయం పై, ప్రతిఘటించాలన్నారు.మాదిగ లకు దక్కాల్సిన ప్రభుత్వ పథకాలు,ఉద్యోగాలు వేరే కులస్తులు దక్కించు కుంటున్నారని దీన్ని పూర్తిగా విభేది %శీ% చాలని యల్లప్ప కోరారు.




## ఏపీలో వాట్సప్‌లో పౌర సేవలకు శ్రీకారం, ఈ గవర్నెన్స్‌లో నయా టెక్నాలజీ

ఉరవకొండ, జనవరి 18 (అనంతప్రభ)
ఏపీలో పౌర సేవలు, ప్రభుత్వ ధృవీకరణ పత్రాల కోసం ప్రభుత్వ కార్యాలయాల చుట్టూ తిరగాల్సిన అవసరం ఇకపై ఉండదు. ఏ ప్రభుత్వ కార్యాలయానికి వెళ్లకుండానే ప్రజలు నేరుగా వాట్సాప్‌లో పౌర సేవలు అందుకునే రోజులు వచ్చేశాయి.

వాట్సాప్ మాతృ సంస్థ మెటాతో ఏపీ ప్రభుత్వం ఈ మేరకు కీలక ఒప్పందం చేసుకుంది. మెరుగైన పౌరసేవల కోసం మెటాతో ఏపీ ప్రభుత్వం గత ఏడాది నవంబర్ 30న ఒప్పందం కుదుర్చుకుంది. వాట్సాప్ బిజినెస్ ద్వారా 100 -150 రకాల పౌరసేవలు నేరుగా అందుకునే అవకాశం లభిస్తుంది.

ఈ సేవలు ఇక వాట్సాప్‌లోనే%శా

%1). జీటు సీ (ప్రభుత్వం నుండి పౌరులకు)

2).బీ టు సీ (వ్యాపారం నుండి వినియోగదారునికి)

3).జీ టూ జీ (ప్రభుత్వం నుండి ప్రభుత్వం)

150 రకాల పౌరసేవలు%శా

%ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం వాట్సాప్ కనీం 100రకాల సేవలను ప్రవేశపెట్టడానికి సన్నాహాలు చేస్తోంది. మొదటి దశలో వాణిజ్యరంగంలో సమర్థవంతమైన ప్రభుత్వ సర్వీస్ డెలివరీ కోసం రీ ఇంజనీరింగ్ విధానాలను అమలుచేస్తారు. రెండోదశలో ఎటువంటి ప్రతిబంధకాలు లేకుండా సులభతరంగా పౌరసేవలు అందిస్తారు. ఈ ప్రక్రియలో, ఈ క్రింది విధంగా వివిధ రకాలసేవలను అందించడానికి ప్రాథమికంగా నిర్ణయించారు.

1. ఎండోమెంట్ సేవలు:

ఆంధ్రప్రదేశ్‌లోని 7 ప్రధాన దేవాలయాల్లో దర్శనం, వసతి, విరాళాలు, వివిధరకాల సేవల కోసం స్లాట్‌ను బుక్ చేసుకోవడం వంటి సేవలు వాట్సాప్ ద్వారా అందుబాటులోకి వస్తాయి.

2. రెవెన్యూ సేవలు:

పౌరులు వివిధ రకాల సేవల కోసం చేసుకున్న తమ దరఖాస్తుల స్థితిని సులభంగా తనిఖీ చేసుకోవడానికి వీలుకలుగుతుంది. పారదర్శకమైన యాక్సెస్ తో సర్వే నంబర్లు, భూభాగాలకు సంబంధించిన పత్రాలు అందుబాటులో ఉంటాయి. సర్వే నంబర్ల ఆధారంగా భూమిని గుర్తించడంలో సహాయం అందుంది. ఈ సమాచారాన్ని స్వతంత్రంగా కనుగొనడంలో వినియోగదారుల యాక్సెస్ మెరుగుపరుస్తారు.

కులం, ఆదాయ ధృవీకరణ పత్రాల కోసం అభ్యర్థనలను క్రమబద్ధీకరిస్తారు. జనన, మరణ ధృవీకరణ పత్రాల జారీ కోసం వాట్సాప్ ద్వారా దరఖాస్తు చేసుకునే సౌలభ్యం ప్రజలకు లభిస్తుంది.

3. పౌర సరఫరాలు

పౌరులు రేషన్ కార్డ్‌ల కోసం ఎలా దరఖాస్తు చేసుకోవాలనే దానిపై స్పష్టమైన మార్గదర్శకాలు విడుదలయ్యాక రేషన్ కార్డులను జారీ చేయడం, రేషన్ పంపిణీ స్టేటస్ ను అప్ డేట్ వంటి సేవలు అందుబాటులోకి వస్తాయి.

4. లిమున్సిపల్ అడ్మినిస్ట్రేషన్ అండ్ అర్బన్ అఫైర్స్

కార్పొరేషన్లు, మున్సిపాలిటీల్లో ఆస్తి పన్ను చెల్లింపు, జనన, మరణ ధృవీకరణ పత్రాలు, వాణిజ్య లైసెన్సులు వంటి సేవలు వాట్సాప్ ద్వారా పొందే అవకాశం ఏర్పడుంది.

5. సేవల నమోదు

ప్రభుత్వ శాఖల రిజిస్ట్రేషన్ల ప్రక్రియకు సంబంధించి వాట్సాప్ ను సాంకేతిక భాగస్వామిగా సేవలను అభివృద్ధి చేస్తుంది. భద్రతను నిర్ధారించే రిజిస్ట్రేషన్ ప్రక్రియకు సంబంధించి సకాలంలో నోటిఫికేషన్‌లు, సర్టిఫికెట్‌లు జారీ, రిజిస్ట్రేషన్ కోసం స్లాట్ బుకింగ్ ఎన్‌కంబరెన్స్ సర్టిఫికెట్ మొదలైన వాటి కోసం దరఖాస్తు చేయడానికి అవకాశమేర్పడుంది.

6. విద్యుత్ శాఖ

విద్యుత్ శాఖలోని విద్యుత్ బిల్లు చెల్లింపునకు వాట్సాప్ ద్వారా అవకాశం లభిస్తుంది. ప్రజల అభ్యర్థనల మేరకు జియో లొకేషన్ ఆధారంగా కొత్త హై-టెన్షన్ లైన్‌లు, పవర్ ట్రాన్స్‌ఫార్మర్‌లను ఇన్‌స్టాల్ చేయడం, ట్రాన్స్‌కో, అంతర్గత కమ్యూనికేషన్ ఛానెల్‌లు, అలర్ట్ సర్వీస్‌లు అందుబాటులోకి వస్తాయి.

7. పరిశ్రమలు

పరిశ్రమల శాఖ ఇప్పటికే ఔట్ రీచ్ కమ్యూనికేషన్ కోసం చాట్‌బాట్‌లను ఉపయోగిస్తోంది. యుటిలిటీ సేవలను ఏకీకృతం చేయడానికి ప్రయత్నాలు జరుగుతున్నాయి. వ్యవస్థాపకుల కోసం సింగిల్ డెస్క్ పోర్టల్‌ను ఏకీకృతం చేయడం కోసం విధివిధానాలు సిద్ధమయ్యాయి. భూమి కేటాయింపు కోసం దరఖాస్తు చేయడం, పెట్టుబడి విధానం, ప్రమోషన్ వంటివాటికి అవకాశం లభిస్తుంది.

8. రవాణాశాఖ

అన్ని రవాణా లైసెన్స్‌లకు సంబంధించిన సేవలు, అనుమతులు ఇప్పటికే ఆన్‌లైన్‌లో అందుబాటులో ఉన్నాయి, వినియోగదారుల సౌలభ్యాన్ని మెరుగుపరచడానికి అన్ని ఫేస్‌లెస్ సర్వీస్‌లను వాట్సాప్ తో ఏకీకృతం చేసి సేవలను అందుబాటులోకి తెస్తారు. ఢిల్లీ ట్రాన్స్‌పోర్ట్ కార్పొరేషన్ మోడల్ లో ఎపిఎస్ ఆర్టీసితో మెటా టీమ్ కలిసి పనిచేస్తుంది. టిక్కెట్ బుకింగ్, పార్శిల్ బుకింగ్‌ల కోసం ఏపీ యస్ ఆర్టీసీ లో సేవలను ఏకీకృతం చేస్తారు.

9. పాఠశాల విద్య

తల్లిదండ్రులు, విద్యార్థులు, డిపార్ట్‌మెంట్ కార్యనిర్వాహకులకు ముఖ్యమైన సమాచారాన్ని పంపడం వంటిసేవలు వాట్సాప్‌తో అనుసంధానం చేయడం వల్ల సులభతరమవుతాయి. విద్యార్థుల హాజరు, పనితీరుకు సంబంధించి 7 మిలియన్ల మంది తల్లిదండ్రులతో కమ్యూనికేట్ చేయడానికి మొబైల్ నంబర్‌తో పాటు ఆధార్ ప్రామాణీకరణతో మెసేజింగ్ సిస్టమ్ అందుబాటులోకి వస్తుంది. పాఠ్యప్రణాళిక ఫలితాలను ట్రాక్ చేయడంతోపాటు మెటా బృందం డిజిటల్ నాగ్రిక్ వంటి అదనపు కోర్సులను కూడా అందుబాటులోకి తేవడానికి కృషిచేస్తుంది.

10. ఉన్నత విద్య

ప్రవేశ పరీక్షలు, అడ్మిషన్లు మొదలైన వాటి కోసం హెచ్చరికలను షెడ్యూల్ చేయడం వంటి సమాచారం అప్ డేట్ గా తెలుసుకునే అవకాశం లభిస్తుంది. స్టూడెంట్ - స్టాఫ్ సపోర్ట్ సర్వీసెస్, వర్చువల్ టీచింగ్ అసిస్టెన్స్, కమ్యూనికేషన్, ఇతర సాఫ్ట్ స్కిల్స్ మెరుగుపరచడానికి యల్ యమ్ యస్ వంటివి అందుబాటులోకి వస్తాయి. విద్యా సేవలకు అంతరాయంలేని యాక్సెస్ కోసం అపార్ ఐడి ని అనుసంధానిస్తారు. డ్రగ్, పొగాకు రహిత క్యాంపస్‌ల కోసం ప్రచారాలు, యూనివర్శిటీల్లో వివిధ సర్టిఫికెట్ల కోసం దరఖాస్తులు చేసుకునే సౌలభ్యం లభిస్తుంది.

11. నైపుణ్యాల అభివృద్ధి %ఱ% శిక్షణ

భారత ప్రభుత్వ ప్రమాణాలకు అనుగుణంగా ఉండేలా పలురకాల నైపుణ్య శిక్షణ కార్యక్రమాలు అందుబాటులోకి వస్తాయి. స్కిల్ డెవలప్‌మెంట్ అవసరాలపై డేటాను సేకరించేందుకు స్కిల్ సెన్సస్ నిర్వహించడంలో మెటా సహకరిస్తుంది. మెటా బృందం వాయిస్/టెక్స్ట్ ద్వారా డైనమిక్ ప్రతిస్పందనల కోసం %ూ×%ని ఏకీకృతం చేస్తుంది.

12. ఐటి, ఎలక్ట్రానిక్స్ అండ్ కమ్యూనికేషన్స్, ఆర్టీజి

ఆయా శాఖల్లో డేటా సెక్యూరిటీ ప్రోటోకాల్‌లను నిర్ధారించడం కీలకం. వాట్సాప్ అనేది అదనపు కమ్యూనికేషన్ ఛానెల్ మాత్రమే. మొత్తం డేటా ప్రభుత్వం వద్ద ఉన్నందున ఇంటిగ్రేషన్ కోసం వైట్‌లిస్ట్ చేయదగిన సమాచారాన్ని అందుబాటులోకి తెస్తారు. డిపార్ట్‌మెంటల్ సమాచారం ఇంటిగ్రేషన్ కోసం సాధ్యాసాధ్యాలను పరిశీలించి, ప్రణాళికను తయారుచేసి నిర్ణీత కాలవ్యవధిలో ఏకీకృతంచేస్తారు.

13. గ్రామ సచివాలయాలు, వార్డుసచివాలయ విభాగం

గ్రామ, వార్డు సచివాలయ్యాల్లో సమర్థవంతమైన సర్వీస్ డెలివరీ కోసం 29 విభాగాల్లో 350o సేవలు ఇప్పటికే ఏకీకృతం చేశారు. వివిధ విభాగాలకు అనుసంధానించడం ద్వారా ఇతర డైనమిక్ సేవలను సమాంతరంగా అందుబాటులోకి తెస్తారు.

వాట్సాప్ గంటకు 10 లక్షల అలర్ట్‌ల సామర్థ్యంతో రియల్ టైమ్ నోటిఫికేషన్‌లను సులభతరం చేస్తుందని ఏపీ ప్రభుత్వం చెబుతోంది. పర్యాటకరంగానికి సంబంధించి అవసరమైన అప్ డేట్లు, ప్రయాణ సమాచారం అందుబాటులోకి వస్తుంది. పౌరులు తమ సమస్యలను తెలియజేయడానికి క్రమబద్ధమైన వేదికగా ఉపకరిస్తుంది. రాష్ట్రంలో అమలవుతున్న ఇన్ఫ్రా ప్రాజెక్ట్‌లు, రహదారి పరిస్థితులు వంటివాటిపై రెగ్యులర్ అప్‌డేట్‌లు లభిస్తాయి.

వ్యవసాయ రంగానికి సంబంధించి మార్కెట్ ధరలు, వాతావరణం, ఉత్తమ యాజమాన్య నిర్వహణ పద్ధతులపై సమాచారం పొందవచ్చు. వివిధ పన్నులకు సంబంధించిన సమాచారం, గడువులు, విధానాలపై కమ్యూనికేషన్ సులభతరం అవుతుంది. ప్రభుత్వ అవసరాలకు అనుగుణంగా ఆటోమేటెడ్ వర్క్‌ఫ్లో క్రమబద్ధీకరిస్తారని ఏపీ ప్రభుత్వం చెబుతోంది. ఈ సేవల్ని జనవరి 18నుంచి అందుబాటులోకి తీసుకువస్తారు

## వైసీపీ అనంతపురము జిల్లా కమిటీ సమావేశం




అనంతపురము, జనవరి 18 (అనంతప్రభ)
వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ జిల్లా అధ్యక్షులు అనంత వెంకటరామిరెడ్డి అధ్యక్షతన వైసీపీ జిల్లా కార్యాలయంలో వైసీపీ జిల్లా కమిటీ సమావేశం.. హాజరైన జిల్లా కమిటీ కార్యవర్గం, అనుబంధ సంఘాల అధ్యక్షులు, నియోజకవర్గాల సమన్వయకర్తలు తలారి రంగయ్య, విశ్వేశ్వరరెడ్డి, మెట్టు గోవిందరెడ్డి, కేతిరెడ్డి పెద్దారెడ్డి, వీరాంజనేయులు, ఎమ్మెల్సీ మంగమ్మ, జెడ్పీ చైర్‌పర్సన్ గిరిజమ్మ, పంచాయతీ రాజ్ విభాగం రాష్ట్ర అధ్యక్షులు వెన్నపూస రవీంద్రారెడ్డి.
ముందుగా మహానేత దివంగత వైఎస్ రాజశ-ేఖరరెడ్డి విగ్రహానికి పూలమాల వేసి నివాళి అర్పించిన నాయకులు
క్షేత్రస్థాయి నుంచి పార్టీ బలోపేతంపై దిశానిర్దేశం చేసిన అనంత వెంకటరామిరెడ్డి
%-% ఏడు నెలల్లోనే ప్రభుత్వం తీవ్ర వ్యతిరేకతను మూటగట్టుకుంది. ఎన్నికల్లో ఇచ్చిన హామీలపై గ్రామ స్థాయి నుంచి పోరాటం చేద్దాం
%-% నియోజకవర్గ, మండల స్థాయి కమిటీలను త్వరలోనే నియమిస్తాం
%-% త్వరలో జిల్లా వైసీపీ కార్యాలయం ప్రారంభం.. అన్ని నియోజకవర్గాల్లోనూ వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ కార్యాలయాలు అందుబాటులోకి రావాలి. సమన్వయకర్తలు, జిల్లా కమిటీలోని నాయకులు కార్యాలయాల్లో అందుబాటులో ఉండాలి.
%-% ప్రజలకు ఏ సమస్య వచ్చినా మన పార్టీ ఆఫీస్ గుర్తుకు రావాలి. అక్కడికి వెళ్తే సమస్య పరిష్కారం దిశగా అడుగులు పడతాయన్న భరోసా కల్పించాలి.
పార్టీ ఒక్క పిలుపు ఇస్తే గ్రామ స్థాయి నుంచి క్యాడర్ కదలాలి.
%-% వైసీపీకి లక్షలాది మంది కార్యకర్తలు ఉన్నారు. వాళ్లను కాపాడుకోవాల్సిన బాధ్యత మనందరిపై ఉంది.
%-% జమిలి వస్తాయో లేదో తెలియదు. అంతకుముందే స్థానిక సంస్థల ఎన్నికలు వసా-్తయి. అందరూ సమాయత్తం కావాలి.
%-% కార్యకర్తల విషయంలో గతంలో జరిగిన తప్పిదాలు జరగవు. తప్పకుండా పార్టీ కోసం కష్టపడిన వారికి గుర్తింపు ఉంటుంది.
%-% అధికార యంత్రాంగాన్ని అడ్డుపెట్టుకుని దౌర్జన్యాలు చేస్తున్నారు. వీటిని సమర్థవంతంగా ఎదుర్కొందాం.



AP 4PG 19 01 2025 SUNDAY qxp_Layout 1 18-01-2025 09:39 PM Page 4



# దబిడి దబిడి పాటకు ఊర్వశి రౌటేల రెమ్యునరేషన్.. మాస్ సాంగ్ కి ఎన్ని కోట్లంటే?



రెండున్నర గంటల పాటు ప్రేక్షకుడిని థియేటర్‌లో కూర్చోబెట్టడం అంత తేలిక కాదు. ఇందుకోసం దర్శక నిర్మాతలు ఎంతో శ్రమిస్తుంటారు. బిగ్ స్క్రీన్స్‌పై ఆడియన్స్‌ని అలరించడానికి సినిమాలో చాలా అంశాలు కీలకపాత్ర పోషిస్తాయి. హీరో ఎలివేషన్స్, ఫైట్స్, డ్రామా, ఎమోషన్, అలాగే పాటలు తదితర అంశాలు ముఖ్యమైనవి. వీటిలో దేనికదే కీలకం.. కాకపోతే పాటలు అయితే మరింత కీలక పాత్ర పోషిస్తాయి. ఈ పాటల్లో ఐటెం సాంగ్స్ .. వాటికి ఉండే క్రేజ్ కూడా వేరే లెవెల్ అని చెప్పడంలో సందేహం లేదు.

ఒకప్పుడు ఐటెం సాంగ్స్ ట్రెండ్ ఒకలా ఉండేది ఇపుడు మాత్రం కొత్తగా మారిపోయాయి. ఐటెం సాంగ్స్‌కి ఒకపుడు తెలుగు సినిమా చూసుకున్నా.. హిందీ సినిమా తీసుకున్నా ఈ పాటల్లో యాక్ట్ చేయడానికి కొందరు ఆర్టిస్టులు ప్రత్యేకంగా ఉండేవారు. వారిని చూడటానికి కుర్రకారు థియేటర్లకు పోటెత్తేవారు. మన దగ్గర చూసుకుంటే జయమాలిని, జ్యోతిలక్ష్మి, సిల్క్ స్మిత వంటి వారు ఐటెం సాంగ్స్‌తోనే హీరోయిన్లను మించిన స్టార్ డమ్ సంపాదించుకున్నారు.

అయితే కాలక్రమేణా ఈ ట్రెండ్ నెమ్మదిగా మారుతూ వచ్చింది. కొత్త కొత్త హాట్ భామలు ఒకరు తర్వాత ఒకరు వచ్చి ఐటెం సాంగ్స్‌కి మరింత హాట్ నెస్ పెంచారు. ఈ తర్వాత ఇండియన్ అమ్మాయిల్లోని ఐటమ్ గర్ల్స్‌ని పక్కన పెట్టి విదేశాల నుంచి కూడా దింపిన ఉదంతాలు ఉన్నాయి. ఇప్పుడు దీనికి కూడా బ్రేక్ ఇచ్చి స్టార్ హీరోయిన్స్‌ని ఐటమ్ భామలుగా మార్చేసి కొత్త ట్రెండ్ స్టార్ట్ చేస్తే అది పెద్ద హిట్ అయ్యింది. టాలీవుడ్‌లో సమంత, తమన్నా, పూజా హెగ్డే, కాజల్ అగర్వాల్ వంటి స్టార్ హీరోయిన్లు ఐటెం గర్ల్స్‌గా సక్సెస్ అయ్యారు.

తాజాగా పుష్ప 2లో యంగ్ బ్యూటీ శ్రీలీల కిస్సిక్ అంటూ అందాలను ఆరబోసి నేషనల్ వైడ్ పాపులారిటీ సంపాదించుకుంది. ఇక రీసెంట్‌గానే నితిన్ సినిమాలో కేతిక శర్మ కూడా ఐటెం గర్ల్‌గా అవతారమెత్తింది. పెద్దగా కష్టపడకుండానే పేరుతో పాటు కళ్లు చెదిరే పారితోషికం వస్తుండటంతో చాలా మంది ముద్దుగుమ్మలు ఐటెం సాంగ్స్ చేసేందుకు గ్రీన్ సిగ్నల్ ఇస్తున్నారు.

ఇకపోతే ప్రస్తుతం నందమూరి బాలకృష్ణ – బాబీ కాంబినేషన్‌లో వస్తున్న డాకు మహారాజ్ సినిమాలో బాలీవుడ్ సెక్సీ బాంబ్ ఊర్వశి రౌటేలా ఐటెం సాంగ్ చేసిన సంగతి తెలిసిందే. దబిడి దిబిడి అంటూ సాగే ఈ సాంగ్‌లో ఆమె నడుము, పిరుదు భాగాలను టచ్ చేస్తూ బాలయ్య వేసిన స్టెప్స్‌పై సోషల్ మీడియాలో ట్రోలింగ్ జరుగుతోంది. అయినప్పటికీ ఈ సాంగ్‌కు మాస్ జనాల నుంచి మంచి రెస్పాన్స్ వస్తోంది.

ఈ పాట కోసం ఊర్వశి తీసుకున్న పారితోషికం చర్చనీయాంశమైంది. దబిడి దిబిడి పాటలో నర్తించినందుకు గాను ఆమె అక్షరాల రూ. కోటి పారితోషికం అందుకున్నట్లుగా ఫిలింనగర్‌లో గాసిప్స్ వైరల్ అవుతున్నాయి. ఇందులో ఎంత వరకు నిజముందో తెలియదు కానీ ఈ న్యూస్ మాత్రం సినీ వర్గాల్లో ఆసక్తికర చర్చకు దారి తీసింది. ఈమెకే ఇంత ఇస్తే హీరోయిన్లుగా చేసిన ప్రగ్యా జైస్వాల్, శ్రద్ధా శ్రీనాథ్‌లకు మేకర్స్ ఎంత ఇచ్చారోనంటూ కామెంట్స్ వినిపిస్తున్నాయి.




## బ్లూ కలర్ డ్రెస్‌లో రకుల్ స్టన్నింగ్ లుక్..



సాధారణంగా ఆర్మీ బ్యాక్‌గ్రౌండ్ ఉన్న కుటుంబంలో అంతా ఎంత స్ట్రిక్ట్‌గా ఉంటారో తెలిసిందే. అలాంటి ఫ్యామిలీ నుంచి వచ్చి టాప్ హీరోయిన్‌గా ఎదిగారు రకుల్ ప్రీత్ సింగ్. ఇండస్ట్రీలో అడుగుపెట్టిన అనతికాలంలోనే స్టార్ హీరోయిన్ స్టేటస్ అందుకున్నారు రకుల్. ప్రస్తుతం తెలుగు తెరకు దూరంగా హిందీలోనే తన అదృష్టం పరీక్షించుకుంటున్నారు. తాజాగా ఆమె సోషల్ మీడియాలో షేర్ చేసిన ఫోటోలు వైరల్ అవుతున్నాయి.

10 అక్టోబర్ 1990న పంజాబీ సిక్కు కుటుంబంలో న్యూఢిల్లీలో జన్మించారు రకుల్ ప్రీత్ సింగ్. ఆమె తండ్రి కుల్వీందర్ సింగ్ ఆయన ఆర్మీలో ఆఫీసర్.. తల్లి రాజేందర్ కౌర్. ధౌలా కౌన్‌లోని ఆర్మీ పబ్లిక్ స్కూల్‌లో ప్రాథమిక విద్యాభ్యాసం, ఢిల్లీలోని జీసస్ అండ్ మేరి కాలేజీలో మ్యాథమేటిక్స్‌లో డిగ్రీ పూర్తి చేశారు రకుల్. క్రమశిక్షణ, సమయపాలన, కష్టపడే తత్వాన్ని తన పేరెంట్స్ నుంచే నేర్చుకున్నానని రకుల్ ఎన్నో వేదికలపై తెలిపారు ఈ ముద్దుగుమ్మ. వారే తనకు ఇన్స్‌పిరేషన్ అని.. జీవితంలో అనుకున్నది సాధించడానికి తనను వెన్నుతట్టి ప్రోత్సహించారని తన తల్లిదండ్రుల గురించి గొప్పగా చెబుతుంటారు.

అందరూ నటనపై ఆసక్తితోనో, ప్యాషన్‌తోనో సినీ పరిశ్రమలో అడుగుపెడుతుంటారు. అయితే రకుల్ మాత్రం కేవలం పాకెట్ మనీ కోసం ఇండస్ట్రీలో అడుగుపెట్టారట. తొలుత కన్నడంలో గిల్లి సినిమాతో హీరోయిన్‌గా ఎంట్రీ ఇచ్చిన రకుల్.. తర్వాత మోడలింగ్‌లో దుమ్మురేపారు. సందీప్ కిషన్ హీరోగా నటించిన వెంకటాద్రి ఎక్స్‌ప్రెస్ మూవీతో తెలుగువారిని పలకరించారు . ఈ సినిమాలో ఆమెకు నేమ్ అండ్ ఫేమ్ వచ్చింది . వచ్చిన ప్రతి అవకాశాన్ని అందుకుంటూ టాలీవుడ్‌లో స్టార్ హీరోయిన్‌గా వెలుగొందారు. చిన్నా, పెద్దా అందరికీ రకుల్ ప్రీత్ సింగే హీరోయిన్‌గా కావాలి అన్నంతగా బలమైన ముద్రవేశారు.

టాలీవుడ్, కోలీవుడ్, బాలీవుడ్‌లలోనూ ఛాన్స్‌లు పట్టేసింది రకుల్. తన సంపాదనను తెలివిగా పలు వ్యాపారాల్లో పెట్టుబడులు పెట్టి రెండు చేతులా సంపాదిస్తున్నారు. బాలీవుడ్ నటుడు, నిర్మాత అయిన జాకీ భగ్నానితో కొన్నాళ్లు డేటింగ్ చేసిన రకుల్ ప్రీత్ సింగ్ ఆయనను పెళ్లాడారు. ప్రస్తుతం హిందీలో దే దే ప్యార్ దే 2లో నటిస్తున్నారు. అన్షుల్ శర్మ దీనికి దర్శకుడు కాగా వచ్చే ఏడాది మార్చిలో ఈ సినిమాను రిలీజ్ చేయనున్నారు.

# గేమ్ ఛేంజర్‌కు రికార్డు బిజినెస్.. రాంచరణ్ మూవీకి ఎన్ని కోట్లు వస్తే లాభాల్లోకి అంటే?



ఆర్ఆర్ఆర్ మూవీ తర్వాత గ్లోబల్ స్టార్ రాంచరణ్ నటించిన గేమ్ ఛేంజర్ సినిమా భారీ అంచనాల మధ్య రిలీజ్‌కు ముస్తాబైంది. తమిళ సెన్సేషనల్ డైరెక్టర్ శంకర్, స్టార్ ప్రొడ్యూసర్ దిల్ రాజు నిర్మించిన ఈ సినిమా జనవరి 10వ తేదీన రికార్డు స్థాయిలో రిలీజ్ కానున్నది. కియారా అద్వానీ, అంజలి, శ్రీకాంత్, ఎస్‌జే సూర్య తదితరులు నటించిన ఈ సినిమా భారీ బడ్జెట్‌తో రూపొందింది. ఈ సినిమా ప్రీ రిలీజ్ బిజినెస్ కూడా టాక్ ఆఫ్ ది ఇండస్ట్రీగా మారింది. ఈ మూవీ బడ్జెట్ ఎంత? ప్రీ రిలీజ్ బిజినెస్ ఎంత? అనే వివరాల్లోకి వెళితే..

రాంచరణ్ ద్విపాత్రాభినయంతో నటిస్తున్న ఈ చిత్రంలో భారీ తారాగాణంతోపాటు ఇండియాలోనే టాప్ టెక్నిషియన్స్ భాగమయ్యారు. ఈ సినిమాలోని 5 పాటలకు సుమారుగా 75 కోట్ల రూపాయలు ఖర్చు చేశారు. అంతేకాకుండా ఐమ్యాక్స్ వెర్షన్‌లో ఈ మూవీని రిలీజ్ చేస్తున్నారు. వీఎఫ్ఎక్స్, సౌండ్ డిజైన్ కోసం లెక్కకు మించిన వ్యయం జరిగింది. ఆర్టిస్టుల రెమ్యునరేషన్లు, సాంకేతిక నిపుణుల పారితోషికంతో కలిపి భారీగా ఖర్చు జరిగింది. ట్రేడ్ వర్గాల రిపోర్టు ప్రకారం ఈ సినిమా బడ్జెట్ సుమారుగా 450 కోట్ల రూపాయల నుంచి 500 కోట్ల రూపాయలు ఖర్చు అయిందని సమాచారం.

గేమ్ ఛేంజర్ సినిమాలోని పాటలు ప్రేక్షకుల్లోను, అభిమానుల్లోను మంచి ఊపు తీసుకు రావడంతో ప్రీ రిలీజ్ బిజినెస్ కూడా భారీగా జరిగింది. గ్లోబల్ స్టార్ కెరీర్‌లో రికార్డు స్థాయిలో బిజినెస్ జరిగింది. నైజాంలో రాంచరణ్ కెరీర్‌లోనే హయ్యెస్ట్ అంటే.. ఆర్ఆర్ఆర్ తర్వాత అత్యధికంగా బిజినెస్ జరిగింది అని ట్రేడ్ వర్గాలు వెల్లడించాయి. నైజాంలో 43 కోట్ల రూపాయల మేర బిజినెస్ వ్యాల్యూ కట్టారని తెలిసింది.

ఇక సీడెడ్, ఆంధ్రా ప్రాంతాల్లో కూడా భారీగానే బిజినెస్ జరిగింది. ఆంధ్రాలో ప్రీ రిలీజ్ బిజినెస్ 75 కోట్ల రూపాయలు, సీడెడ్‌లో 25 కోట్ల రూపాయల మేర బిజినెస్ జరిగినట్టు సమాచారం. ఆంధ్రాలోనే ఈ సినిమా 100 కోట్ల మేర బిజినెస్ చేసుకొన్నది. ఇక నైజాంతో కలిపి ఈ మూవీ 145 కోట్ల రూపాయల మేర తెలుగు రాష్ట్రాల్లో బిజినెస్ చేసుకొన్నది.

అలాగే, గేమ్ ఛేంజర్ సినిమా బ్రేక్ ఈవెన్ వివరాల్లోకి వెళితే.. ఈ సినిమా లాభాల్లోకి ప్రవేశించాలంటే.. కనీసం 150 కోట్ల రూపాయల షేర్, 300 కోట్ల రూపాయల గ్రాస్ వసూళ్లను సాధించాలి అని ట్రేడ్ వర్గాలు వెల్లడించాయి. అయితే రిలీజ్ తర్వాత హిట్ టాక్ వస్తే.. ఈ సినిమా భారీ లాభాలను సాధిస్తుందనే అభిప్రాయం వ్యక్తమవుతున్నది.

# బచ్చల మల్లి మూవీ రివ్యూ అండ్ రేటింగ్

చిన్నతనంలో చదువుల్లో బచ్చల మల్లి (అల్లరి నరేష్) టాప్ స్టూడెంట్ మాత్రేమే కాకుండా పదో తరగతిలో మెరిట్ స్టూడెంట్. అయితే ఓ కారణంగా తండ్రిపై విపరీతమైన ద్వేషం పెంచుకొంటాడు. తన తల్లికి తండ్రి చేసిన అన్యాయానికి మానసికంగా చలించిపోవడమే కాకుండా వీధి రౌడీగా మారిపోతాడు. మద్యం, మగువలకు అలవాటు పడి జీవితాన్ని నాశనం చేసుకొంటాడు. అలాంటి పరిస్థితుల్లో మల్లి జీవితంలోకి కావేరి (అమృత అయ్యర్) వస్తుంది.

ఉన్నత చదువులు చదువుతాడనుకొన్న మల్లీ జీవితం రోడ్డు పాలు కావడానికి కారణమేమిటి? తండ్రిపై పీకల్లోతు ద్వేషాన్ని ఎందుకు పెంచుకొన్నాడు? తండ్రిపై కోపం తన జీవితంపై ఎలాంటి ప్రభావం చూపించింది? కావేరి తన జీవితంలోకి వచ్చిన తర్వాత జరిగిన సంఘటనలు ఎఫెక్ట్ ఏమిటి? జీవితాన్ని అస్తవ్యస్తం చేసుకొన్న మల్లీ ప్రేమను కావేరి ఫ్యామిలీ అంగీకరించిందా? మల్లి జీవితం గాడిన పడిందా? పోలీస్ అధికారి లక్ష్మీ నారాయణ (రావు రమేష్), గణపతి రాజు (అచ్యుత్ కుమార్) పాత్రలు ఏమిటి? అనే ప్రశ్నలకు సమాధానమే బచ్చల మల్లి సినిమా కథ.

గాడి తప్పిన మల్లీ జీవితం గురించి చెప్పే ప్రయత్నంలో ఉత్తమ విద్యార్థి లైఫ్ ఎలా ఊగిసలాడిందనే పాయింట్‌తో ఎమోషనల్‌గానే దర్శకుడు సుబ్బు మంగాదేవి మొదలుపెట్టాడు. కానీ రొటీన్ సన్నివేశాలు, కొత్తదనం లేని కథ, కథనాల కారణంగా ఏదో పాత సినిమా చూస్తున్నామనే ఫీలింగ్ కల్పించినప్పటికీ.. మధ్యలో కొన్ని సీన్లు హృదయానికి టచ్ అయ్యేలా రాసుకోవడం ఆయన ప్రతిభకు అద్దం పట్టిందని చెప్పవచ్చు. రకరకాల ఎమోషన్స్‌తో ప్రీ క్లైమాక్స్ వరకు కథను లాగినట్టు అనిపించినా.. చివరి 20 నిమిషాల్లో స్టోరీని గ్రిప్పింగ్‌గా, ఎమోషనల్‌గా, గుండెను పిండేసేలా చేసిన విధానంతో ఫుల్ మార్కులు కొట్టేశాడనిపిస్తుంది.

కమెడియన్‌గా ముద్ర వేసుకొన్నప్పటికీ.. ప్రాణం, గమ్యం, శంభో శివ శంభో, మహర్షి లాంటి సినిమాలతో నటుడిగా తనలోని మరో కోణంతో విశేషంగా అభిమానులు సంపాదించుకొన్న యాక్టర్ అల్లరి నరేష్. తనలోని నటుడిని బయటకు లాగే ప్రయత్నంలో చేసిన చిత్రం బచ్చల మల్లి సినిమాగా చెప్పుకోవచ్చు. మల్లిగా తన పాత్రలో పరకాయ ప్రవేశమే చేశారనే చెప్పాలి. కమెడియన్ నరేష్‌కు ఎక్కడా పొంతనా ఉండదు. ప్రీ క్లైమాక్స్ నుంచి చివరి సీన్ వరకు సినిమాను ఓ రేంజ్‌లో నిలబెట్టడమే కాకుండా అవార్డు విన్నింగ్ ఫెర్ఫార్మెన్స్ ఇచ్చారని చెప్పవచ్చు. అల్లరి నరేష్ కెరీర్‌లో మరో బెస్ట్ మూవీగా ఈ సినిమాను చెప్పుకోవచ్చు.

సాంకేతిక విభాగాల విషయానికి వస్తే.. సినిమాటోగ్రఫీ, మ్యూజిక్, యాక్షన్ కోరియోగ్రఫీ ఈ సినిమాకు ప్లస్ పాయింట్స్. తుని పరిసర ప్రాంతాలను అందంగా తెరకెక్కించారు. విశాల్ చంద్రశేఖర్ బ్యాక్ గ్రౌండ్ స్కోర్ బాగుంది. పాటలు అంతగా ఆకట్టుకోలేకపోయాయి. చోటా కే ప్రసాద్ ఎడిటింగ్ సినిమాను గ్రిప్పింగ్‌గా మార్చింది. ఉత్తమ చిత్రాలను అందించే రాజేశ్ దండ అనసరించిన నిర్మాణ విలువలు బాగున్నాయి.

బచ్చల మల్లి సినిమా గురించి ఫైనల్‌గా చెప్పాలంటే.. అల్లరి నరేష్ పెర్ఫార్మెన్స్, యాక్షన్ సన్నివేశాలు, అమృత అయ్యర్‌తో ఎమోషనల్ లవ్ ట్రాక్, ప్రీ క్లైమాక్స్ నుంచి వచ్చే ఎమోషనల్ ఎపిసోడ్ సినిమాకు ప్లస్ పాయింట్స్. పాత కథే అయినప్పటికీ.. భావోద్వేగాలు కొన్ని చోట్ల బలంగా వర్కవుట్ అయ్యాయి. అచ్యుత్ కుమార్ పాత్రను మధ్యలోనే వదిలేయడం వల్ల కన్‌ఫ్యూజన్ రేకెత్తుతుంది. హరితేజ ట్రాక్ చాలా బాగుండటమే కాకుండా సీరియస్‌గా నడిచే కథలో కొంత వినోదాన్ని జొప్పించేలా చేసింది. మంచి కంటెంట్, పెర్ఫార్మెన్స్‌కు స్కోప్ ఉన్న సినిమా. ఈ వారం థియేటర్‌లో చూడదగిన సినిమాల్లో ఒకటి. ఎమోషనల్ ఫ్యామిలీ డ్రామాలను ఇష్టపడే వారికి తప్పకుండా నచ్చుతుంది



PRINTED, PUBLISHED & and OWNED by T VIJAYANAND, And PRINTED at M/S JBN PUBLICATIONS, # 2/381-A - RAGITHOTA PALEM, Near SHALOM CHURCH, Tadipatri - 515411 Anantapuram District, Andra Pradesh. Published at M/S JBN PUBLICATIONS, # 2/381-A, RAGITHOTA PALEM, Near SHALOM CHURCH, Tadipatri - 515411 Anantapuram District, Andra Pradesh. PIN - 515411. Editor T VIJAYANAND, RNI NO: APTEL/2015/72694. Cell : 8886090199. E-mail ID : ananthaprabha@gmail.com